GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శనివారం- ఫిబ్రవరి 10- 2024 పేజీలు : 3

## పి.వి-చరణ్‌సింగ్-స్వామినాథన్‌లకు భారతరత్న



**టీ మీడియా, ఫిబ్రవరి 9, న్యూఢిల్లీ :** మాజీ ప్రధానమంత్రి పివి.నరసింహారావు, చరణ్ సింగ్‌లతో పాటు వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్‌లకు భారతరత్న అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోడి ట్వీటర్ వేదికగా వెల్లడించారు. భారతరత్న సాధించిన తొలి తెలుగు బిడ్డగా పివి.నరసింహారావు నిలిచారు. ఇప్పటికే కర్పూరి ఠాకూర్, ఎల్.కె.అద్వానీలకు భారతరత్న ప్రకటించిన సంగతి విదితమే. ఈసారి మొత్తం ఐదుగురికి భారతరత్న అత్యున్నత పురస్కారాన్ని కేంద్రం ప్రకటించడం విశేషం. పివి.నరసింహారావు భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా 1991 నుంచి 1996 వరకు పనిచేశారు. ఈ పదవిని అధిష్టించిన మొదటి దక్షిణ భారత వ్యక్తి పి.వి. కావడం విశేషం. సంక్షోభంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి ప్రగతి బాట పట్టించిన ఘనతను పివి సొంతం చేసుకున్నారు. పాములపర్తి వెంకట నరసింహారావు 1921జూన్ 28న జన్మించి 2004డిసెంబర్ 23న మరణించారు. న్యాయవాదిగా, బహుభాషావేత్తగా, రచయితగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా, కేంద్ర మంత్రిగా, ప్రధానిగా పివి దేశానికి విశేష సేవలందించారు.

# రోజా రెయ్యాల పులుసు పెట్టారు
# జగన్ బొక్క పెట్టారు



# నరేంద్ర మోదీ నల్లగొండలోన? ఢిల్లీలో ఉంటారా?

- పదేళ్లలో కృష్ణా నీళ్లలో మరణశాసనం రాశారు
- ప్రజాపాలన అందిస్తూ ముందుకెళ్తాం
- బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ ఆగ్రహం

**టీ మీడియా, ఫిబ్రవరి 9,హైదరాబాద్:** ఆర్ఎస్ టార్గెట్ గా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెలరేగిపోయారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు రేవంత్ రెడ్డి. పలు అంశాల్లో ఆ పార్టీ నేతలను చెడుగుడు ఆడేసుకున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల అంశంలో బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో షేక్ చేశారు .బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, అందుకే ఆ పాలనను ప్రజలు తిరస్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శుక్రవారం రేవంత్ అసెంబ్లీలో మాట్లాడారు. 'బీఆర్ఎస్‌కు ప్రజలు ప్రధాన ప్రతిపక్ష బాధ్యత అప్పగించారు. అయినా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి రాకపోవడం దురదృష్టకరం. ఆయన అసెంబ్లీకి వచ్చి మా ప్రభుత్వానికి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుకుంటున్నాం.రాష్ట్ర పునర్విభజన బిల్లు నా సూచన మేరకే వచ్చిందని కేసీఆర్ పదే పదే చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు? నరేంద్ర మోదీ నల్లగొండలో ఉంటారా? ఢిల్లీలో ఉంటారా? కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు.. దమ్ముంటే ఢిల్లీలో చూస్కోండి. గల్లీలో కాదు. జంతర్ మంతర్ లో ధర్నా చేయండి. మేము కాపాలా ఉంటాం. ఫిబ్రవరి 9వ తేదీ మా ప్రభుత్వం రెండు నెలలు పూర్తి చేసుకుంది. ఈ రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పరిమితి పది లక్షలకు పెంపు హామీలు అమలు చేశాం. ప్రతిపక్షం సహకరించకపోయినా ప్రజాపాలన అందిస్తూ ముందుకెళ్తాం.గవర్నర్ ప్రసంగంలో ముఖ్యమైన విషయాలను పొందుపరిచాం. అయినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మమ్మల్ని విమర్శిస్తూనే ఉన్నారు. వాళ్ల నాయకున్ని మెప్పించడానికి మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రజలు తెలంగాణ ఉద్యమ కాలంలో టీజీ అని బండ్ల మీద రాసుకోవడంతో పాటు గుండెల మీద పచ్చబొట్లు పొడిపించుకున్నారు. కానీ అప్పటి పాలకులు టీజీకి బదులు టీఆర్ఎస్ వచ్చేలా టీఎస్ అని పెట్టుకున్నారు. దానిని మార్చాం. రాజరిక పోకడలున్న అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయించాం'తెలంగాణ గీతాన్ని కేబినెట్ ఆమోదం తెలిపితే మెచ్చుకోకపోగా విమర్శలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో రైతు బంధు పైసలు 9 నెలల పాటు పడ్డాయి. ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు వేశాం. ఆటో కార్మికుల పక్షాన ఒకరు ఆటోలో డ్రామాలు వేశారు. గతంలో ఒకరు అగ్గిపెట్టె డ్రామాలు ఆడితే%ూ%మొన్న ఆటో డ్రామా మరొకరు వేశారు. వాళ్ళ ఇండ్లలో నాలుగైదు ఉద్యోగాలు ఉన్నాయి%ూ%కారుణ్య నియామకాలు మాత్రం చేపట్టలేదు' అని రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్‌కు చురకలంటించారు.నాగార్జునసాగర్ మీదకి జగన్ తుపాకులతో వస్తే.. చేత కాక కూర్చున్నారు. రాయలసీమకు పోయినప్పుడు మంత్రి రోజా ఇంటికి వెళ్లి ఆమె పెట్టిన రాగి సంకటి, రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పి మాట ఇచ్చారు కేసీఆర్. రాయలసీమ ఎత్తిపోతల పథకం.. జీవో 203 రూపొందించుకుంది ప్రగతి భవన్ లోనే. ఏపీ.. ఒక్కరోజు 12.5 టీఎంసీ నీళ్లు రాయలసీమకు తరలించుకుపోయేలా ప్రాజెక్టులు కడుతుంటే కళ్ళు మూసుకున్నారు.తెలంగాణకు ఎస్ ఎల్ బీసీని.. తొమ్మిదిన్నరేళ్లలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. పాలమూరు-రంగారెడ్డి పదేళ్లలో పూర్తి చేయలేదు. పదేళ్లలో కృష్ణా నీళ్లలో మరణశాసనం రాశారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడుతుంటే మా కాళ్ళకు అడ్డం పడుతున్నారు. కృష్ణా జలాల నీళ్లు అప్పగించింది కేసీఆర్ కాదా? 68శాతం క్యాచ్ మెంట్ ఏరియా ఉంటే.. 33శాతం నీటి వాటా 299 టీఎంసీలకు ఒప్పుకున్నారు. సంతకాలు చేయడం వల్ల.. కృష్ణాలో తెలంగాణకు మరణశాసనం రాశారు. 2014లో కొత్తలో చేశారేమో అనుకున్నాం. కానీ 2016తో పాటు 2023 వరకు సేమ్ సంతకాలు చేశారు. దీనికి హరీశ్ రావు ఏం సమాధానం చెబుతారు? జగన్ ఆక్రమించుకుంటే ఏం చేశారు?" అని నిలదీశారు.ఇంటి దొంగలు లేకుండా జగన్ వచ్చి నాగార్జున సాగర్ డ్యామ్ మీద పహారా కాసే పరిస్థితి వస్తుందా? వాళ్లు పెట్టిన పులుసు తిని వీళ్లు అలుసు ఇవ్వడం వల్లే ఈరోజు ఈ పరిస్థితి వచ్చింది" అంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు.మీ కళ్ల ముందే కదా మీ ఇంట్లో పంచభక్షపరమాన్నాలు జగన్ కు పెట్టి జీవో నెంబర్ 203 ను మీ ఇంట్లోనే పునాదులు వేసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కు ప్రగతిభవన్ లో కేసీఆర్ డైనింగ్ టేబుల్ మీద పునాది రాయి పడింది. దానికి పునాది రాయి వేసింది మీరే కదా? రోజుకు 8 టీఎంసీల నీరు తరలించుకుపోవడానికి అనుమతి ఇచ్చింది, టెండర్లు పెలించింది, కాంట్రాక్టులు అప్పగించింది, పనులు పూర్తి చేసింది మీరు అధికారంలో ఉన్నప్పుడే కదా అన్నారు.



## 16న రవాణా రంగం బంద్

### -సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు

**టీ మీడియా, ఫిబ్రవరి 9,విశాఖ :** రోడ్డు రవాణా డ్రైవర్లుకు ఊరిత్రాడు వంటి సెక్షన్ 106 (1&2), మోటారు ట్రాన్స్‌పోర్టు సవరణ చట్టం 2019, జివో నెం. 21ని రద్దు చేయాలని, డ్రైవర్లుకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్‌లో పన్ను మినహాయింపు ఇవ్వాలని డిమాండ్లతో ఫిబ్రవరి 16న రవాణా బంద్ చేపట్టారు. ఈ బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, విశాఖ లారీ ఆపరేటర్స్, క్వారీ లారీ, ఆటో, మోటారు, క్యాబ్, టాటా మ్యాజిక్, వ్యాన్‌లు, లారీ, గ్యాస్ ట్యాంకర్స్, క్రేన్ ఆపరేటర్స్ సంఘాల నాయకులు ఈ రోజు జరిగిన సదస్సులో పాల్గొని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు పి.రాజుకుమార్ అధ్యక్షత జరిగింది. సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి. హెచ్.నరసింగరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్, మోటారు యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.అప్పలరాజు, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ, ఆర్‌టిసి నాయకులు అప్పడు, శివ, క్యాబ్ యూనియన్ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాసరావు, లారీ ఆపరేటర్స్ ట్రెజరర్ కాశీ విశ్వనాథం, క్వారీ అధ్యక్షులు రమణ, క్రేన్ ఆపరేటర్స్, హైర్ బస్ నాయకులు అర్జున్ తదితరులు పాల్గొని మాట్లాడారు. పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఈ సదస్సుకు ముఖ్య వక్తగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్.నరసింగరావు మాట్లాడుతూ "రవాణా రంగాన్ని, రోడ్లులను నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ క్రింద ప్రైవేటు వారికి ధారదత్తం చేస్తున్నారు. ఒనర్ కమ్ డ్రైవర్స్‌ను లేకుండా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగమే మోటారు ట్రాన్స్‌పోర్టు చట్టం, సెక్షన్ 106 (1&2) అనేక దాడులు చేస్తున్నారు. రవాణా రంగంలో అత్యధిక మంది ప్రయాణీకులకు సేవలందించే వారిలో రోడ్డు రవాణా డ్రైవర్లది కీలకస్థానం. ప్రభుత్వాలు ఏ విధమైన సహాయం చేయకపోయినా, తమ సొంత పెట్టుబడితో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల ద్వారా ఆటో రిక్షాలను కొనుగోలు చేసి, స్వయం ఉపాధిగా జీవనం సాగిస్తున్నారు. ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల అధిక వడ్డీలకు బల్కైపోతున్నారు. ప్రభుత్వాలు ఉపాధి కల్పించకపోవడంతో స్వయం ఉపాధిగా ఆటోలు నడుపుతూ తమ కుటుంబ పోషణ కోసం ప్రతిరోజు ప్రయాణికులకు సేవలందిస్తూ బాలీచాలని ఆదాయంతో అర్థాకలితో జీవిస్తున్నారు. కనీసం సహాయం చేయడం మానివేసినా అదనంగా కేసులు, ఫైనాల్టీలు, జైలు శిక్షలు రద్దు చేయాలని, సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలని' విజ్ఞప్తి చేశారు.

### డ్రైవర్ల మెడకు ఉరితాడు ఇలా

'కేంద్రంలోని మోడీ ప్రభుత్వం డ్రైవర్ల మెడకు ఉరితాడు బిగించే విధంగా సెక్షన్‌లు 106 (1) (2) హిట్ అండ్ రన్. చట్టాన్ని 21 డిసెంబర్ 2023న తీసుకువచ్చింది. గతంలో ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యం కారణం అయితే గరిష్టంగా 2 సంవత్సరాలు శిక్ష ఉండేది. ఇప్పుడు మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన సెక్షన్ 106 (1) (2) ప్రకారం 10 సంవత్సరాల జైలు 7 లక్షల జరిమానా విధించేలా నిబంధనలు తయారు చేసింది. ఇప్పటివరకు ప్రమాదాలు జరిగిన వెంటనే స్టేషన్ బెయిల్ తీసుకునే అవకాశం ఉండేది. కొత్త చట్టంలోని నిబంధనల వలన కోర్టులో మెయిల్ కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. జివో నెం. 21 & 2019 మోటారు ట్రాన్స్‌పోర్టు చట్టంలో భారీగా పెంచిన జరిమానాలు అమలులోకి వచ్చి 4సంవత్సరాలయ్యింది. కానీ ప్రమాదాలు తగ్గలేదు సరికదా 2022లో ప్రమాదాలు పెరిగాయని ప్రభుత్వ గణాంకాలే తెలియజేస్తున్నాయి. అందుచేత ప్రమాదాలకు అసలైన కారణాలను పరిష్కరించకుండా శిక్షలు పెంచితే ప్రమాదాలు తగ్గుతాయని చెప్పడం మోసగించడమేనని అనుభవం రుజువు చేస్తున్నది.

రవాణా రంగ కార్మికుల ద్వారా ప్రభుత్వాలకు లక్షల కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్న మోటారు కార్మికుల సంక్షేమానికి ఎటువంటి చట్టం లేకుండా పోయింది. డ్రైవర్లు ఏ విధమైన ప్రమాదానికి గురి అయినా ఆ కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సహాయం అందడం లేదు. ఆటో డ్రైవర్లు ఇతర రవాణా రంగ కార్మికులకు రక్షణ కల్పించే విధంగా కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, డిల్లీ రాష్ట్రాల తరహాలో సమగ్ర సంక్షేమ చట్టాన్ని చేయాలని వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని' సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

## ప్రపంచ యుద్ధాలపై
# ఎఐ ప్రభావం పడుతుంది

### - రష్యా అధ్యక్షుడు పుతిన్



**టీ మీడియా, ఫిబ్రవరి 9, మాస్కో :** ప్రపంచ యుద్ధాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ప్రభావం పడనుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ అన్నారు. ఆయన తాజాగా ఫాక్స్ న్యూస్ జర్నలిస్టు టక్కర్ కార్లసన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో.. ఉక్రెయిన్ యుద్ధంపైన, ప్రపంచ యుద్ధాలపై ఎఐ ప్రభావం ఏ మేరకు పడనుందో ఆయన తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ ఇంటర్వ్యూలో పుతిన్ ఉక్రెయిన్ యుద్ధం గురించి మాట్లాడుతూ.. '2022లో రష్యా - ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైంది. ఈ యుద్ధం ప్రారంభమైన కొద్దికాలానికే ఇస్తాంబుల్‌లో జరిగిన శాంతి ఒప్పందానికి రష్యా- ఉక్రెయిన్‌లు దాదాపు అంగీకారం తెలిపాయి. కానీ పశ్చిమ దేశాల ఆదేశానుసారం ఉక్రెయిన్ ఆ శాంతి ఒప్పందాన్ని తిరస్కరించింది. ప్రత్యేకించి శాంతిని వ్యతిరేకించిన వారిలో అప్పటి బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ కూడా ఒకరు. ఇప్పటికైనా పశ్చిమ దేశాలు కానీ, ఉక్రెయిన్ కానీ శాంతిని గురించి ఆలోచించాలి. ఉక్రెయిన్ యుద్ధం కోసం.. ప్రత్యేకించి ఉక్రెయిన్‌కి ఆయుధాల పంపిణీ కోసం అమెరికా ఎందుకంత ఖర్చు చేస్తోంది? అలా ఖర్చు చేయాల్సిన అవసరం ఏముంది? అసలు అమెరికాకు ఇది అవసరమా? అమెరికా, జార్జియా, పోలాండ్ దేశాల నుంచి వచ్చిన కిరాయి సైనికులు ఉక్రెయిన్ కోసం పోరాడుతున్నారు. ప్రపంచ యుద్ధం మొత్తం మానవాళి అంతరించిపోయే అంచుకు తీసుకువస్తుందనేది స్పష్టం. 1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత రష్యా 'నాగరిక ప్రజలు' అని పిలవబడే కుటుంబంలో భాగం కావాలని కోరుకుంది. అయితే నాటో తూర్పువైపు విస్తరించడంతో దాని ఆశలు ఆవిరైపోయాయి. ప్రస్తుతం వేగవంతమైన ఆర్థిక వృద్ధి కారణంగా పశ్చిమ దేశాలు రష్యా కంటే చైనాకే ఎక్కువ భయపడుతున్నాయి.' అని ఆయన అన్నారు. అలాగే పుతిన్ ఈ ఇంటర్వ్యూలో ఎఐ గురించి ప్రస్తావిస్తూ.. 'రోమన్ సామ్రాజ్య పతనం సమయంలో కంటే ప్రపంచం వేగంగా మారుతున్నది. ప్రస్తుతం జన్యుశాస్త్రవేత్తలు సూపర్‌మ్యాన్‌ని సృష్టించగలరు. దీనికి ఉదాహరణగా ఎలోన్ మస్క్ మానవ మెదడులో చిపన్ ఉంచారు అంటూ ఆయన చమత్కరించారు. అయితే సాంకేతికంగా అభివృద్ధి చెందినా.. పురోగతి సాధించినా.. మానవత్వం గురించి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రచ్ఛన్న యుద్ధం వేళ అణు ఆయుధ నియంత్రణకు మార్గదర్శకాలుగా కృత్రిమ మేధస్సును ఉపయోగించాలి అని పుతిన్ సూచించారు. ఎఐ అనియంత్రిత అభివృద్ధిని ఆపలేమని ఒక అవగాహనకు వచ్చినప్పుడు, మొత్తం మానవాళికే ముప్పు వాటిల్లుతుందనుకున్నప్పుడు దీన్ని ఎలా నియంత్రించాలనే దానిపై అంత:రాష్ట్ర స్థాయిలో చర్చలు జరుగుతాయని తనకు అనిపిస్తోందని పుతిన్ అన్నారు. అమెరికా పౌరుడైన గెర్ష్‌కోవిచ్‌ను గూఢచర్యం ఆరోపణలపై 2023 మార్చి 29న ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ (ఎఫ్ఎస్‌బి) యెకాటెరిన్‌బర్గ్‌లోని యురల్స్ నగరంలో 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించింది. అయితే గెర్ష్‌కోవిచ్ రష్యాలోని జైల్లో ఉంచడంలో అర్థం లేదు. అతన్ని అమెరికాకు అప్పగించేందుకు మేం సిద్ధంగా ఉన్నాము. దీనికనుగుణంగా చర్చలు జరుగుతున్నాయి. అని పుతిన్ అన్నారు.

## పరిషత్ నిధులు తో నిర్మించిన భవనాలు ప్రభుత్వం స్వాధీనం చేసువాలి

- అపర కర్మ ల భవనం కు సంక్షేమ భవన్ పేరా..?
- నిర్వహణ కు ప్రత్యేక ఉద్యోగిని కేటాయించాలి
- అఖిల భారత బ్రాహ్మణ (సర్వీస్ ) నెట్ వర్క్ హెల్ప్ లైన్

**టి మీడియా, ఫిబ్రవరి 9,హైదరాబాద్ :** తెలంగాణ లో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కంట్రీ బ్యూషన్ తో నిర్మాణం చేసిన భవనాలు ను తక్షణమే ప్రభుత్వం స్వాదీనం చేసువాలని అఖిల భారత బ్రాహ్మణ (సర్వీస్ ) నెట్ వర్క్ హెల్ప్ లైన్ కన్వీనర్ శనగపాటి మురలీ కృష్ణ కోరారు. %ూ% ప్రజాదనం తో నిర్మాణం చేసిన ఈ భవనాలు కమ్యూనిటి హల్ గా నిర్వహించాలీ, ప్రతీ జమ కు ఖచ్చితమైన రసీదు, బ్యాంక్ అకౌంట్, ఖర్చు లు కు లెక్కలు లాంటి వి అన్ని అధికారులు పర్యవేక్షణ లో జరగాలి అన్నది నిబంధనలు గా ఉంది.ప్రభుత్వ ఆస్థి అయిన ఈ భవనాలు కొంతమంది వ్యక్తి గత ఆస్థి గా మార్చు కొని అడ్డ గోలుగా వసూళ్లు కు పాల్పాడుతున్నరు. అపర కర్మ లు నిర్వహణ భవనం అంటే స్మశానం తో సమానం. అక్కడ నిర్వహించే కార్యక్రమం లు ఇక్కడ చేస్తారు. అటువంటి భవనం కు బ్రాహ్మణ సంక్షేమ భవనం అని బోర్డు పెట్టటం లోనే వీరికి సాంప్రదాయం పై, బ్రాహ్మణ ల పట్ల ఉన్న గౌరవం తెలియ చేస్తోంది.ఒక్క బ్రాహ్మణ లు కు మాత్రమే కాకుండ హిందూ సాంప్రదాయం కొనసాగించే అందరు ఈ భవనం వినియోగించు కొనే అవకాశం ఉంది. అన్ని విషయం లు మరుగు న పరచి కమ్యూనిటీ హాల్ అయిన ఖమ్మం గాయత్రీ భవన్ ని వ్యక్తిగత ఆస్థి గా దొంగ కాయితాలు తో తాకట్టు పెట్టుకొన్న విదంగా బ్రాహ్మణ పరిషత్ నిధులు తో నిర్మాణం చేసిన భవనాలు కూడా కొంతమంది కీ ఆదాయ వనరులు గా మార్చుకొని, సొంత డబ్బులు తో నిర్మాణం చేసినట్లు, నిర్వహణ ఇబ్బంది గా ఉంది చందాలు ఇవ్వండి అని వసూలు కు తెరలేపారు. ఇప్పటి వరకు చేసిన వసూళ్లు, ఖర్చు వివరాలు తో పాటు, కార్యక్రమం లు చేసున్నా వారి వద్ద డబ్బులు వసూలు అధికారం ఎవరు ఇచ్చారు అన్న విషయా లు గురించి ప్రభుత్వ పెద్దలు కు పిర్యాదు చేస్తాము అన్నారు. భవనం నిర్వహణ కు ప్రత్యేక ఉద్యోగి నియామకం కోసం పోరాటం చేస్తాము అన్నారు. బ్రాహ్మణ ల సామూహిక ప్రయోజనం కోసం చేసిన నిర్మాణం లు కాపాడడం ద్యేయం గా కార్యాచరణ ఉంటుంది అని శనగపాటి మురలీ కృష్ణ పేర్కొన్న రు.







## మరో కీలక ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో..

### -17న శ్రీహరికోట నుంచి ప్రయోగం

**టీ మీడియా, ఫిబ్రవరి 9,నెల్లూరు:** జిల్లా శ్రీహరి కోటలోని భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రయోగానికి సిద్దమయింది. వాతావరణానికి సంబంధించిన ప్రతి క్షణం సమాచారాన్ని అందించే వాతావరణ ఉపగ్రహం ఇన్సాట్ - త్రీ డీఎస్‌ను ఇస్రో ప్రయోగించనుంది. ఈ ఉపగ్రహం సహాయంతో మెరుగైన వాతావరణ సూచన అందుబాటులోకి రావడంతో పాటు విపత్తు హెచ్చరికలకు కూడా ఉపకరిస్తుంది. ఇస్రో ఈ ఉపగ్రహాన్ని ఫిబ్రవరి 17న ఇస్రో రాకెట్ ప్రయోగ కేంద్రమయిన తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించనుంది. ఈ ఉపగ్రహం జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ %ఖీ% 14 నుంచి ప్రయోగించనున్నారు ఇస్రో శాస్త్రవేత్తలు... ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని షార్‌లో జీఎస్ఎల్వీ - ఎఫ్ 14 రాకెట్ ప్రయోగానికి సంబంధించిన పనుల్లో శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు. షార్‌లోని రెండో ప్రయోగ వేదిక వద్ద ఇప్పటికే రెండు దశల అనుసంధాన పనులు పూర్తి కాగా మూడో దశ పనులు జరుగుతున్నాయి. ప్రకృతి విపత్తుల సమయంలో ముందస్తుగా సమాచారం తెలుసుకునే అత్యాధునిక సాంకేతిక వ్యవస్థతో కూడిన 19 పేలోడ్‌లను కూడా పంపుతున్నారు ఇస్రో శాస్త్రవేత్తలు... ఇస్రో ఈనెల 17న సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోట నుంచి జీఎస్ఎల్వీ - ఎఫ్ ఫోర్టీన్ ద్వారా మరో రాకెట్‌ను ప్రయోగించనుంది. ఇన్సాట్ - త్రీ డీఎస్ వాతావరణ ఉపగ్రహాన్ని జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టనుంది. జీఎస్ఎల్వీ మూడు దశల లాంచ్ వెహికిల్ అని, ఇది 51.7 మీటర్ల పొడవు, 420 టన్నుల బరువు ఉంటుందని ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు.

## మాజీ ప్రధాని పీవీకి భారత రత్న.. సీఎం జగన్ హర్షం



**టీ మీడియా, ఫిబ్రవరి 9,తాడేపల్లి:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. " పీవీ నరసింహారావు రాజనీతిజ్ఞుడు, ఉన్నత రాజకీయ, నైతిక విలువలు కలిగిన పండితుడు. ఆయనకు అత్యున్నత పౌర పురస్కారాన్ని ప్రకటించటం తెలుగు ప్రజలందరికీ గౌరవం. రైతుల కోసం పాటుపడిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా భారతరత్న ప్రదానం చేయడం యావత్ జాతి గర్వించదగ్గ విషయం" అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.



# హింసకు దారి తీసిన మసీదు కూల్చివేత..నలుగురి మృతి

**టి మీడియా, ఫిబ్రవరి 9, ఉత్తరాఖండ్ :**లోని హల్ద్వానీలో అక్రమంగా నడుస్తున్న మదర్సా, దానిని ఆనుకుని ఉన్న మసీదు కూల్చివేత హింసకు దారితీశాయి. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా 250 మంది వరకు గాయపడ్డారు. హింస మరింత విస్తరించకుండా కనిపిస్తే కాల్చివేత ఆదేశాలతో పోలీసులు నగరంలో కర్ఫ్యూ విధించారు. ఇంటర్నెట్‌ను పూర్తిగా నిషేధించారు. స్కూళ్లు మూతపడ్డాయి. కోర్టు ఆదేశాలతో గురువారం పోలీసులతో కలిసి ఆ ప్రాంతానికి చేరుకున్న ప్రభుత్వాధికారులు మదర్సా, మసీదు అక్రమంగా నడుస్తున్నట్టు ప్రకటించి కూల్చివేశారు. అడ్డుకునేందుకు స్థానికులు విశ్వప్రయత్నం చేశారు. అది చివరికి ఘర్షణకు, ఆపై హింసకు దారితీసింది. ఆందోళనకారుల దాడిలో 50 మందికిపైగా పోలీసులు గాయపడ్డారు. పలువురు అధికారులు, మున్సిపల్ వర్కర్లు, జర్నలిస్టులు ఈ హింసలో చిక్కుకున్నారు. వికృతమూకలు అధికారులపై రాళ్లు రువ్వుతూ విధ్వంసం సృష్టించారు. అప్రమత్తమైన పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఆందోళనకారులు పోలీస్ స్టేషన్ బయట వాహనాలకు నిప్పు పెట్టడంతో హింస వికృతరూపం దాల్చింది. 20 ద్విచక్ర వాహనాలు, సెక్యూరిటీ బస్‌కు అల్లరిమూక నిప్పు పెట్టినట్టు పోలీసులు తెలిపారు. హింస నేపథ్యంలో హల్ద్వానీలో ముందు జాగ్రత్త చర్యగా కర్ఫ్యూ విధించారు. ప్రభావిత ప్రాంతాల్లో దుకాణాలు, స్కూళ్లు మూసివేయించారు. పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉంది. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.




# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

**టీ మీడియా, ఫిబ్రవరి 9, పెద్దపల్లి:** జనవరి 14న గోదావరిఖని లోని డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జిల్లా స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 10 మరియు 11 వ తేదీన హన్మకొండ జిల్లా ధర్మసాగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు అరికిల్ల అర్పన్, ఉమా మహేష్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్ మరియు ప్రధానోపాధ్యాయులు హకీంఖాన్ విద్యార్థులను అభినందించారు.

## ప్రోటోకాల్ నిబంధనలు విస్మరించిన రామగిరి ఎంపీడీవో సస్పెన్షన్

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**టీ మీడియా, ఫిబ్రవరి 9, పెద్దపల్లి :** ప్రోటోకాల్ నిబంధనలు విస్మరించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన రామగిరి ఎంపిడీఓ ఐ.రమేష్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. కమాన్ పూర్ ఎంపిపి కార్యాలయానికి చెందిన ఎంపిడీఓ ఐ.రమేష్ డిప్యూటేషన్ పై రామగిరి ఎంపీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలలో పాటించాల్సిన ప్రోటోకాల్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎంపిడీఓ ఐ.రమేష్ తన కార్యాలయ విధుల పట్ల సైతం గౌరవపూర్వకంగా వ్యవహరించడం లేదని గమనించనైనదని, అనేక మార్లు ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ జనవరి 31న జరిగిన కార్యక్రమంలో సైతం శిలాఫలకంలో ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పాత తేదీతో ఉన్న శిలాఫలకం పెట్టి బాధ్యత రహితంగా ఉన్న కారణంగా షోకాజ్ నోటీసులు జారీ చేసిన తర్వాత సదరు ఎంపిడిఓను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపిడిఓ పై ఉన్న క్రమశిక్షణ ప్రొసీడింగ్స్ ముగిసే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని, సస్పెన్షన్ కాలంలో సదరు ఉద్యోగి తన అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళవద్దని కలెక్టర్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

# కల్వర్టు మరమ్మత్తుల కోసం కృషి చేసిన కార్పొరేటర్



**టి మీడియా, ఫిబ్రవరి 9, గోదావరిఖని:** రామగుండం కార్పొరేషన్ పరిధి 45వ డివిజన్లో శుక్రవారం కార్పొరేటర్ కొమ్ము వేణు ఆధ్వర్యంలో డివిజన్ లో సింగరేణి కార్మిక కుటుంబాలు నివాసముంటున్న కాలనీలలో నాలా కల్వర్టు పనులను చేపట్టారు. అనంతరం కాలనీలలో చెత్తాచెదారం రోడ్లపైకి రాకుండా ప్రహరి గోడ నేర్పించి, స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సందర్భంగా కార్పొరేటర్ కొమ్ము వేణు మాట్లాడుతూ.. డివిజన్లో కార్మిక క్షేత్రంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగరేణి యాజమాన్యంతో అభివృద్ధి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు కల్వర్టు నిర్మాణ పనులు, స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టడంతో కార్మిక కుటుంబాలు హర్షం వ్యక్తం చేశారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి టివైజి వసంత కుమార్ వికాస్, సూపర్వైజర్ వేణు, కార్పొరేటర్ తో పాటు డివిజన్ యువకులు, మహిళలు, సింగరేణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజికోద్యమకారుల కరదీపిక కేవీపీఎస్ డైరీ

**- డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**టీ మీడియా, ఫిబ్రవరి 9, పెద్దపల్లి :** 26 ఏళ్ల కేవీపీఎస్ సామాజికోద్యమ ప్రస్థానంలో డైరీ ప్రచురించడంవల్ల అది సామాజికోద్యమకారులకు కరదీపిక ఉంటుందని కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కేవీపీఎస్ 2024 సం డైరీ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆవిష్కరించారు. మొట్టమొదటి డైరీ ని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ కు అందించారు. అనంతరం కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ.. మహనీయుల జీవిత ముఖ్య ఘట్టాలు రాజ్యాంగం కల్పించిన చట్టాలు జీవో లు ప్రచురించి సామాజికోద్యకారుల చేతుల్లో ఒక కరదీపిక ఉంటుందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవీపీఎస్ అనేక సామాజికోద్యమాలు,కులవివక్ష అంటరానితనం పై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిందన్నారు.ఆ పోరాటాల వెలుగులో రాజ్యాంగం రిజర్వేషన్ల ను ప్రభుత్వ రంగ సంస్థలపరిరక్షణ కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మొదుంపల్లి శ్రవణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి సిపెల్లి రవీందర్,మహమ్మద్ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల కండువాలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఆందోళన



**టీ మీడియా, ఫిబ్రవరి 9,హైదరాబాద్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన మండలి సభ్యులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండలి సభ్యులను అవమాన పరిచారని, వెంటనే ఆయన క్షమా పణలు చెప్పాలన్నారు.సభ గౌరవ మర్యాదలను కాపాడాల్సిన సీఎం ఇలాంటివి మాట్లాడకూడదన్నారు. అయితే సీఎంపై వచ్చిన ఫిర్యాదును అసెంబ్లీ సెక్రటరీకి పంపినట్లు కౌన్సిల్ చైర్మన్ చెప్పారు.శాసనసభ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుపై శాసనమండలిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాయిదా తీర్మానం ఇచ్చారు.విగ్రహం ఏర్పాటు ఆవశ్యకతపై సభలో చర్చించాలని ఆమె కోరారు. ఇటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నల్ల కండువాలను వేసుకొని శాసన మండలికి వచ్చారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.దీంతో ఎమ్మెల్సీలు వాగ్వాదానికి దిగారు. నల్ల కండువాలు వేసుకొని రావద్దని పోలీసులు సూచించారు. నిరసన తెలపడం తమ హక్కని, కావాలంటే సస్పెండ్ చేసుకోవాలంటూ ఎమ్మెల్సీలు భాను ప్రసాద్, శోభన్ రెడ్డి, తాతా మధు, మహమూద్ అలీ తదితరులు సభలోకి వెళ్లిపోయారు.

# ఓటుకు నోటు కేసు

**-రేవంత్ కు సుప్రీం నోటీసు**



**టీ మీడియా, ఫిబ్రవరి 9,హైదరాబాద్ :**ఓటుకు నోటు కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుక్రవారం నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను మధ్యప్రదేశ్‌కు మార్చాలంటూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గతంలో సుప్రీంలో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై తాజాగా స్పందించిన సుప్రీంకోర్టు భుత్వానికి, ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది. నాలుగు వారాల్లో నోటీసులపై స్పందించి సమాధానం చెప్పాలని సూచనలు చేసింది. గతంలో ఈ కేసులో రేవంత్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. స్టీఫెన్‌సన్‌ను రేవంత్ రెడ్డి కలిసి.. డబ్బులు ఇస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో జోరుగా వైరల్ కావడంతో అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో రేవంత్ రెడ్డి కొన్నాళ్ల పాటు జైలు శిక్షను కూడా అనుభవించారు. ఆ తర్వాత బెయిల్ మీద బయటకు వచ్చారు. అయితే, మరోసారి ఈ కేసు వ్యవహారం తెరపైకి రావడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా సంచలనంగా నిలిచింది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి ఏ విధంగా స్పందిస్తారో తెలియాల్సి ఉంది.

# మహిళపై వివస్త్రను చేసి.. కారంపొడితో దాడి

**టి మీడియా, ఫిబ్రవరి 9,రామారెడ్డి:**మండలంలోని ఈసన్నా పల్లి లో ఆదివారం దళిత మహిళను వివస్త్రను చేసి కారంపొడి తో దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలులోకి వచ్చింది. బాధితులు, స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన సందాని నరేష్, అదే గ్రామానికి చెందిన నాగారపు సాధ్యతో 2021 డిసెంబర్ 24న ఇల్లరికం వివాహం జరిగింది. వారికి సంవత్సరం నాలుగు నెలల పాప ఉంది. ఇంటిలో తరుచుకో గొడవలు జరగడంతో, ఆటో డ్రైవర్ గా, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలానికి చెందిన దళిత మహిళ పరిచయమై, పరిచయం ప్రేమగా మారి, రామారెడ్డి మండలం కన్నాపూర్ ఆలయంలో వివాహం చేసుకొని, గత ఎనిమిది నెలల నుండి సహజీవనం గడుపుతున్నారు. ఇస్సన్నపల్లి లో ఉంటూ, నరేష్ స్థానిక రైస్ మిల్ లో పనిచేస్తున్నారు. మహిళా కూలి పని చేస్తూ జీవిస్తున్నారు. నాలుగో తేదీ ఆదివారం రాత్రి 10 గంటలకు నరేష్ భార్యకు సంబంధించిన అత్త మామతో పాటు బంధువులు, ఉంటున్న రూమ్ లోకి చొరబడి మహిళ అని చూడకుండా ఇద్దరినీ వ్యవస్థలను చేసి కారం పొడి చల్లుకుంటూ దాడి చేశారని, దాడి చేస్తూ వీడియోలు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పంపారు.దాదాపు 11 గంటల సమయంలో మాచారెడ్డి మండలం అక్కాపూర్ కు తీసుకెళ్లి, రాత్రి రెండు గంటల వరకు నరేష్ ను కరెంటు స్తంభానికి కట్టేశారు. ఉదయం మాచారెడ్డి పోలీస్ స్టేషన్ కు తరలించగా, సాయంత్రం ఏడు గంటల వరకు ఉన్న పోలీసులు కాంప్రమైజ్ కావాలని ఒత్తిడి తెచ్చి ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడంతో, తిరిగి ఇసనపల్లి వచ్చి బుధవారం స్థానిక ఎస్సైని సంప్రదించిన కాంప్రమైస్ కావాలని చెప్పడంతో, శుక్రవారం జిల్లా ఎస్పీని సంప్రదించడంతో హుటాహుటిన రాత్రి కేసు నమోదు చేసినట్లు బాధితులు తెలిపారు. దళిత మహిళపై దాడి చేయటం హే లేమైన చర్య అని, దళిత సంఘాలు, బాధితులు, ప్రజలు దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాయి.



# పీవీ నరసింహారావు కి భారతరత్న ప్రకటించిన పట్ల హర్షం



**టీ మీడియా, ఫిబ్రవరి 9, సుల్తానాబాద్ :** తెలంగాణ ముద్దుబిడ్డ భారతదేశం మాజీ ప్రధాని దేశ ఆర్థిక సంస్కరణలు చేసినటువంటి మహానుభావుడు శ్రీ శ్రీ పీవీ నరసింహారావు కి భారతరత్న ప్రకటించడం పట్ల భారత ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన సుల్తానాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈనాడు భారతదేశం ఇంత పురోగతిలో ముందున్నదంటే ఆనాడు భారత దేశ ప్రధానిగా ఉన్నటువంటి పీవీ ఎన్నో త్యాగాలు చేసి దేశ అభివృద్ధి కొరకు సంస్కరణ బాటలో పునాది వేసినటువంటి మహానుభావుడు బహుభాషా కోవిదుడు గా పేరు ఉండడమే కాకుండా అన్ని రంగాల్లో రాణించిన శ్రీ పి వి మన కరీంనగర్ జిల్లా వాస్తవ్యులు కావడం జిల్లాకే గర్వకారణం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నటువంటి ఈ మహత్కార్యం ఈనాడు నెరవేరడం గొప్ప విషయం మరో మారు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.




# పరారీలో బాల్క సుమన్

**-ప్రత్యేక బృందంగా ఏర్పడి పోలీసులు గాలింపు**

**టీ మీడియా, ఫిబ్రవరి 9,మంచిర్యాల :**ఈనెల 5న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ విస్తృతస్థాయి నియోజవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి, బాల్క సుమన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేదికపై బాల్కసుమన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. ఒక్కసారిగా ఆగ్రహానికి లోనయ్యారు. రేవంత్ రెడ్డిని కొడతానంటూ హెచ్చరించారు. వేదికపై నుంచే చెప్పును చూపిస్తూ చెప్పుతో కొడతా అంటూ రేవంత్ రెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలతో బాల్క సుమన్ మాట్లాడారు.బాల్క సుమన్ వ్యాఖ్యలతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం హోదాలో ఉన్న రేవంత్ పై ఇలా మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ లలో బాల్క సుమన్ పై కాంగ్రెస్ నేతలు ఫిర్యాదులు చేశారు. అయితే, మంచిర్యాల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో పోలీసులు బాల్క సుమన్ ను అదుపులోకి తీసుకొనేందుకు సిద్ధమయ్యారు. అప్పటి నుంచి బాల్క సుమన్ పరారీలో ఉన్నాడు. ఆయన కోసం పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడి గాలిస్తున్నారు.



# ఎన్ని సమన్లు పంపితే అన్ని పాఠశాలలు ఓపెన్ చేస్తా

**- సిఎం అరవింద్ కేజ్రీవాల్**

**టీ మీడియా, ఫిబ్రవరి 9, న్యూఢిల్లీ :** ఢిల్లీలోని విద్యార్థులందరికీ నాన్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థలు తనకు ఎన్ని సమన్లు పంపాయో.. ఢిల్లీ నగరంలో అన్ని పాఠశాలలను తెరుస్తానని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీలోని మయూర్ విహార్ ఫేజ్-3లో ప్రభుత్వ పాఠశాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా కేజ్రీవాల్ ప్రసంగించారు.బీజేపీ ఈ దేశానికి అతిపెద్ద ఉగ్రవాదిగా మారిందన్నారు. కేంద్రం పరిధిలోని అన్ని దర్యాప్తు సంస్థలన్నింటినీ తనపైకి బీజేపీ ప్రభుత్వం ఉసిగొల్పుతుందన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలను సాకారం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించి, పేదరికాన్ని రూపుమాపుతామన్నారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చాలా అద్భుతమైన పాఠశాలలను ప్రారంభించాము. ఇటీవల అనేక కొత్త పాఠశాలలు ప్రారంభించామని గుర్తు చేశారు. వీటిలో 1.5 లక్షల మంది పిల్లలకు చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్యను అందించడమే ఆప్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాత స్కూల్ భవనాలను కూల్చేసి, అధునాతన సదుపాయాలతో కొత్త భవనాలను నిర్మించామని తెలిపారు. ల్యాబ్‌లు, లైబ్రరీలు, తరగతి గదులను అద్భుతంగా నిర్మించామని కేజ్రీవాల్ చెప్పారు.

Regd. No. 100/20
T MEDIA

## టి మీడియా వారి ముఖ్య సమాచారం

కేంద్ర ప్రభుత్వ డిజిటల్ మీడియా నిబంధన లు 2021 కీ లోభడి, జి ఎస్ టి లైసెన్సు కూడా కలిగిన, నిబంధనలు మేరకు నడుస్తున్న టి మీడియా (టోటల్ తెలుగు మీడియా) సంస్థ లో పత్రీక ప్రకటన లు (ప్రెస్ నోట్‌లు) ప్రెస్ క్లబ్ ప్రెస్ మీట్లు, అదే విధంగా ఎన్నికల వార్తలు ప్రచురితం, ప్రసారం కోసం నిర్ణిత మొత్తం సర్వీస్ ఛార్జ్‌గా చెల్లించి, బిల్లు తీసుకొగలరని మనవి. మాకు కార్యలయం అద్దె, సిబ్బంది సేవలు, వాహనాల ఇందనం, కంప్యూటర్ లు మాకు కావాల్సిన ఇతర ఏ సేవలు ఉచితంగా పొందడం లేదు. కావునా సహకారించగలరు.

ఇట్లు :
యాజమాన్యం

